
మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే దొంతి

పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలి

- లోపాలు లేకుండా తాగునీటి సరఫరా చేయాలి
- బతుకమ్మ, దసరాకు ఏర్పాట్లు చేయాలి
- సమీక్షలో ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట, సెప్టెంబర్ 29: పట్టణ పరిధిలో పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలని, లోపాలు లేకుండా తాగునీరు సరఫరా చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. నర్సంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో సమీక్షించారు. పట్టణంలో శానిటేషన్, వీధిదీపాలు, తాగునీటి సౌకర్యంపై శ్రద్ధ చూపాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మంచినీటి సౌకర్యం కోసం పట్టణంలో పనులు చేసేందుకు అమృత్ పథకంలో రూ. 30 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఇందులో భాగంగా నూతన ట్యాంకు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జోహ్న, ఏఈ రాజేశ్, ఫ్లోర్‌లీడర్ సాంబయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయకుమార్, ములుకల వినోదా సాంబయ్య, ఓర్సు అంజలి, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.


రవికుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి, పెద్ది, నరేందర్

నన్నపునేని రవికుమార్‌కు నివాళి

కరీమాబాద్, సెప్టెంబర్ 29: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు రవికుమార్ దశ దినకర్మను ఉర్సు బైపాస్ రోడ్డులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు హాజరై రవికుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నన్నపునేని నరేందర్‌ను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ చీప్‌విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అరూరి రమేశ్, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, పెద్ది స్వప్న, నాగుర్ల వెంకన్న, కార్పొరేటర్లు ఉన్నారు.

OFFICE OF THE ASSISTANT DIRECTOR, HANDLOOMS AND TEXTILES, WARANGAL.

SHORT TENDER NOTICE

Rc No 135/2024-C Date : 29-09-2024

SEALED TENDERS are invited for installation of (60) stalls with octonium and laminated ply wood,Electrical fittings and Electrical lights and materials, wallposters, Banners, Handbills and pamphlets etc for the State Handloom Expo sponsored by DC for Handlooms, Ministry of Textiles, Government of India, New Delhi to be conducted at Hanumakonda from 08.10.2024 to 21.10.2024. The Details of the TENDERS/ QUATATIONS are available with the Assistant Director, Handlooms and Textiles, KLN Reddy Colony,Subedari, Warangal on payment of Rs 1000/- by way of DDs in favour of Assistant Director, Handlooms and Textiles, Warangal.The persons/ firms who are submitting their quotations should have at least (6) years of Experience in this field. Last date for submission of TENDERS/ QUATATIONS is 05.10.2024 up to 12.00 Noon at office of the Assistant Director, Handlooms and Textiles, KLN Reddy Colony, Subedari, Warangal. The tenders will be opened on the same day at 2.00 P.M.

Sd/- **ASSISTANT DIRECTOR**
Handlooms and Textiles, Warangal.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

సర్టిఫికెట్స్ పోయినవి

కట్కూరి శివరాం, S/o రామ్మూర్తి, వయస్సు: 37, వృత్తి: ప్రైవేట్ జాబ్ , R/o H.No: 1-9-458, జులైవాడ, HNK, T.S. సుబేదారికి బైక్ పై వెళుతుండగా మార్గమధ్యలో నా SSC-R.No. 068826, ఇంటర్మీడియట్ Reg. No. 4464151 ఒరిజినల్ Memo సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికినయెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్ర:
Call: 9959459955

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I ADDAGATLA GNYANESHWARI W/o ADDAGATLA GNANESWAR R/o H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G. Has changed my name to ADDAGATLA GNANESWARI W/o ADDAGATLA GNANESWAR H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జోరుగా రేషన్ బియ్యం దందా

- లబ్ధిదారుల వద్ద సేకరించి మిల్లులకు తరలింపు
- అక్రమ సంపాదనకు తెరతీసిన మిల్లర్లు
- రాత్రి వేళ ల్లో బియ్యం రవాణా
- చోద్యం చూస్తున్న అధికారులు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 29: రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం యథేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. కొంతమంది గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి దళారులకు చేరవేస్తున్నారు. అలాగే, కొంతమంది డీలర్లు కార్డుదారుల నుంచి దుకాణాల వద్దే బియ్యం తీసుకొని అక్రమార్కులకు చేరవేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దళారులు మిల్లులు, ప్లాట్ఫాం‌లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మిల్లర్లు కూడా బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. విజిలెన్స్ అధికారులు ఇటీవల మండలకేంద్రంలోని మిల్లులపై దాడులు నిర్వహించారు. ఇందులో పట్టణ సమీపంలోని ఓ మిల్లులో బియ్యం అక్రమ నిల్వలను గుర్తించారు. పట్టణానికి సమీపంలో ఉన్న కొన్ని మిల్లుల యజమానులు కేవలం రేషన్ బియ్యం దందా చేయడమే ప్రధాన వ్యాపారంగా ఎంచుకొని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం రాత్రి పట్టణ సమీపంలోని ఓ మిల్లుకు ప్రైవేటు వాహనంలో బియ్యాన్ని తీసుకొచ్చి మిల్లులో డంపింగ్ చేసేందుకు ప్రయత్నించారు. దీన్ని కొంతమంది స్థానిక యువకులు గుర్తించి ఫొటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇలాంటి వాహనాలు నిత్యం మిల్లులకు బియ్యం చేరవేస్తుండడంతో యజమానులు కూడా సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు శ్రద్ధ చూపి బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

వర్ధన్నపేట పట్టణం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం

కరెంట్ మీటర్ విషయంలో గొడవ

- కర్రతో ఒకరిపై దాడి
- తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం

గీసుగొండ, సెప్టెంబర్ 29: వరంగల్ 16వ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలో ఆదివారం కరెంటు మీటర్ విషయంలో ఇరువురి మధ్య జరిగిన గొడవలో ఒకరి తలకు తీవ్ర గాయాలైనట్లు సీఐ బాబులాల్ తెలిపారు. సుంకు శ్రీకాంత్ ఆదివారం మధ్యాహ్నం మెయిన్‌రోడ్డు నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. అయితే, ఇంటికి కరెంట్ మీటర్ ఇచ్చే విషయంలో శ్రీకాంత్ అడ్డుపడుతున్నాడని గోపగాని శంకర్, బోడ దస్రూ అతడితో గొడవపడ్డారు. అంతటితో ఆగకుండా శ్రీకాంత్ తలపై కర్రతో దాడి చేశారు. బలమైన గాయం కావడంతో శ్రీకాంత్‌ను స్థానికులు, కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎస్ఆర్‌నగర్‌లో పరస్పర దాడులు

ఇరువర్గాలపై కేసు నమోదు

కాశీబుగ్గ, సెప్టెంబర్ 29: వరంగల్‌లోని 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో శనివారం రాత్రి ఇరువర్గాలు పరస్పర దాడులకు పాల్పడినట్లు ఎనుమాముల సీఐ అల్లె రాఘవేందర్ తెలిపారు. ఎస్ఆర్‌నగర్‌కు చెందిన మంచాల అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా అతడి స్నేహితులు ఇంటికి వచ్చారు. అదే ఏరియాకు చెందిన జీవన్, వినయ్, కల్యాణ్‌కు సంబంధించిన బైక్‌లు రోడ్డుకు అడ్డుగా ఉన్నాయి. వాహనాలను తీయాలని కోరడంతో ఇరువర్గాల మధ్య మాటామాట పెరిగి అర్జున్ స్నేహితులు వారిపై దాడి చేశారు. అనంతరం అర్జున్ ఇంటిపై జీవన్, వినయ్, కల్యాణ్ కర్రలతో దాడికి దిగి ఇంటి తలుపులు, కిటికీలను ధ్వంసం చేశారు. ఇరువర్గాల ఘర్షణలో పలువురు గాయపడ్డారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

వరంగల్‌లో పాగాకు ఉత్పత్తుల పట్టివేత

గిర్మాజీపేట, సెప్టెంబర్ 30: ప్రభుత్వం నిషేధించిన రూ. 22,500 విలువైన పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. స్టేషన్‌రోడ్‌లోని గణేశ్ కిరాణా షాపులో ఆదివారం సిబ్బంది తనిఖీలు చేశారు. ఈ క్రమంలో పొగాకు ఉత్పత్తులను గుర్తించి షాపు యజమాని విష్ణును అదుపులోకి తీసుకొని విచారించారు. పొగాకు ఉత్పత్తులను పిన్నవారివీధిలోని హేమరామ్‌చౌదరి కిరాణా షాపులో కొనుగోలు చేసినట్లు చెప్పాడు. దీంతో విష్ణుతోపాటు హేమరామ్‌చౌదరి అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

'చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి'

రాయపర్తి, సెప్టెంబర్ 29: మండలకేంద్రంలోని మంచినీళ్ల చెరువును రక్షించాలని కోరుతూ సోమవారం నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్‌ను స్థానికులు జయప్రదం చేయాలని రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధులు కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని అంగడి మైదానంలో కమిటీ ప్రతినిధులు, అఖిల పక్ష నాయకులు, గ్రామంలోని సబ్బండ వర్గాల యువకులు, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఆకుల సురేందర్‌రావు, గారె నర్సయ్య, కాంచన పల్లి వనజారాణి, గారె బిక్షపతి, రావుల భాస్కర్‌రావు, బండారి అశోక్, సుధాకర్, పరమేశ్వర్, అక్బర్, అయిత రాంచందర్, నీలయ్య, అఫ్రోజ్ ఖాన్, ఫిరోజ్‌ఖాన్, గారె కుమార్, కుంట ప్రభాకర్, రమేశ్, మధు, కోతి వీరయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజల వినతి

నెక్కొండ, సెప్టెంబర్ 29: నెక్కొండ పట్టణం 11వ వార్డులోని హనుమాన్ ఆలయ సమీపంలో విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ఆ భూమిని అక్రమార్కుల నుంచి కాపాడాలని హనుమాన్ నగరవాసులు ఆదివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. హనుమాన్ బజార్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న 180 గజాల ప్రభుత్వ భూమికి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు గతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. ఫెన్సింగ్, బోర్డును కొందరు తొలగించారు. ప్రభుత్వ భూమి పక్కనే జంపాల శ్రీనివాస్‌కు చెందిన 76 గజాల స్థలాన్ని కొనుగోలు చేసిన నాయకులు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని కాలనీవాసులు సూలం సారయ్య, గంధం రాజు, సతీశ్, శ్రీను తెలిపారు. ప్రభుత్వ భూమిని కలుపుకొని 130 గజాలుగా పేర్కొంటూ యాదవ సంఘం నాయకులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని అధికారులను కోరారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం ఇదే..

నేటి ధర్నాను జయప్రదం చేయాలి

వర్ధన్నపేట సెప్టెంబర్ 21: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యాఖ్యలకు నిరసనగా మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గకేంద్రంలో నిర్వహించనున్న ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు కంజర్ల మహేశ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, మాదిగ సామాజిక వర్గం నాయకులను అవమానపరిచేలా మాట్లాడడాన్ని నిరసిస్తూ నేడు పట్టణంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మాదిగ కుల సంఘాల ప్రతినిధులు, యువకులు తరలిరావాలని కోరారు.

'చెన్నారావుపేటకు ప్రత్యేక కార్యదర్శిని నియమించాలి'

చెన్నారావుపేట, సెప్టెంబర్ 29: చెన్నారావుపేట గ్రామ పంచాయతీకి ప్రత్యేక కార్యదర్శిని నియమించాలని మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేటలో 1500 కుటుంబాలు, 5000 జనాభా ఉన్నా ప్రత్యేక కార్యదర్శి లేరన్నారు. ఐదేళ్ల కాలంలో 8 మంది కార్యదర్శులు ఇన్‌చార్జీలుగా పని చేశారని గుర్తుచేశారు. శాశ్వత కార్యదర్శి లేకపోవడంతో ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోందన్నారు. గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణ సరిగా ఉండడం లేదన్నారు. గ్రామానికి గ్రేడ్-1 కార్యదర్శిని నియమించాలని కలెక్టర్‌ను కోరారు.


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్‌మియా

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

వరంగల్‌చౌరస్తా, సెప్టెంబర్ 29: గుండెపోటుకు గురై వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కార్డియోపల్మెనరీ రీసక్సిటేషన్ (సీపీఆర్)పై అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, ఐఎంఏ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్‌మియా సూచించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని ఎన్నారై భవనంలో విద్యార్థులకు ఆదివారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. సాటి మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు స్పందించాలన్నారు. గుండెపోటుకు గురైన వారిలో చాలా మంది కనీసం సీపీఆర్ చేయకపోవడం వల్లే మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఆక్సిజన్ అందక ఇబ్బందులు పడుతున్న సమయంలో కృత్రిమ శ్వాస అందించడంతో పాటు గుండె వేగాన్ని పెంచడం కోసం సీపీఆర్ చాలా ఉపయోగపడుతుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి

రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలి

- అసైన్డ్ పట్టాలు ఉన్న రైతులకు రుణాలు ఇవ్వాలి
- ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి

ఖానాపురం, సెప్టెంబర్ 29: ప్రభుత్వం రైతులందరికీ బేషరతుగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ డిమాండ్ చేశారు. ఖానాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో ఆంజనేయులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. అనంతరం రామస్వామీనాయక్ మాట్లాడుతూ పాలకవర్గ సభ్యుల సహకారంలో సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, జిల్లాలోనే ముందు వరుసలో నిలుపుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా అందించాలన్నారు. బుధరావుపేటలోని సొసైటీ స్థలంలో కమర్షియల్ కాంప్లెక్ నిర్మిస్తామన్నారు. అందుకు ప్రభుత్వ సహకారం కావాలన్నారు. పాకాల ఆయకట్టులో అసైన్డ్ భూములే ఎక్కువగా ఉన్నందున డీసీసీ బ్యాంకు అధికారులు అసైన్డ్ పట్టాలు కలిగిన రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ ఖానాపురం సబ్ మార్కెట్ యార్డులో సౌకర్యాలను మెరుగుపరుస్తానన్నారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, డైరెక్టర్లు సాంబయ్య, రాజు, రవీందర్‌రావు, కుమారస్వామి, సునీత, అచ్యుతం, సీఈఓ ఆంజనేయులు,సిబ్బంది రాజు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఆదిత్యా ప్రతాప్

అపరాల పంటల విస్తీర్ణం పెంచాలి

కాశీబుగ్గ, సెప్టెంబర్ 29: రాష్ట్రంలో అపరాల పంటల విస్తీర్ణం పెంచాల్సిన ఆవశ్యకత ఉందని, దానికోసం పరిశోధనలు విస్తృతం చేయాలని అఖిల భారత సమన్వయ వానకాలం పంటల కో ఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్యాప్రతాప్ సూచించారు. వరంగల్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆదివారం అపరాల విభాగంలోని పరిశోధన కేంద్రంలో సమీక్షించారు. ప్రస్తుతం నిత్యావసర సరుకులకు బాగా డిమాండ్ ఉందని, వాటిని రైతులు పండిస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. రాను న్న రోజుల్లో రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మేలైన వంగడాలు తయారు చేసి, రైతులకు కావాల్సిన సాంకేతిక సూచనలు, పరిజ్ఞానాన్ని తమ పరిశోధనల ద్వారా అందజేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ బలరాం, అపరాల విభాగం అధిపతి డాక్టర్ ఎన్ సంధ్యాకిశోర్, ఇన్‌చార్జి డాక్టర్ ఎం.మధు, డాక్టర్ జి.పద్మజ, డాక్టర్ వీరన్న, రైతులు పాల్గొన్నారు.

కుటుంబ పోషణ భారమై వివాహిత ఆత్మహత్య

రాయపర్తి, సెప్టెంబర్ 29: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన గన్నారంలో జరిగింది. ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్ వివాహం జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం తమ్మడపల్లి(జీ)కి చెందిన శ్యామల(30)తో ఎనిమిదేళ్ల క్రితం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులతోపాటు కుమార్తె ఉన్నారు. మూడేళ్ల క్రితం వెంకటేశ్ కాళ్లు చచ్చుబడి పోయాయి. కుటుంబ పోషణభారమై శ్యామల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నది. జీవితంపై విరక్తి చెందిన శ్యామల శనివారం మధ్యాహ్నం ఇంటి వద్ద గడ్డి మందు తాగింది. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

శ్యామల(ఫైల్)

గ్రామీణ వైద్యుల మండలాధ్యక్షుడిగా కైలాసం

గీసుగొండ, సెప్టెంబర్ 29: ఆర్ఎంపీ, పీఎంపీల మండలాధ్యక్షుడిగా ఎలుకుర్తి గ్రామానికి చెందిన ముండ్రాతి కైలాసంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా బాధ్యుడు నరేందర్ తెలిపారు. సభ్యులుగా శివప్రసాద్, రవీందర్, సురేందర్, వెంకటేశ్వర్లు, అశోక్, రాంబాబు, కమలాకర్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కైలాసం మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామన్నారు. సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేశ్, శ్రీనివాస్, రాజిరెడ్డి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

వర్ధన్నపేట సెప్టెంబర్ 21: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు ఆదివారం వర్ధన్నపేట సమీపంలో పట్టుకున్నారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై ఆటో ట్రాలీలో బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వాహనాన్ని వెంబడించారు. ఆకేరువాగు దాటి ఇల్లంద రాజేశ్వరస్వామి ఆలయం వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకొని వాహనాన్ని తనిఖీ చేశారు. సుమారు రూ. 10 వేల విలువైన నాలుగు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నీలగిరిస్వామితండాకు చెందిన మాలోత్ రాజేందర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు

బండౌతాపురంలో తాగునీటి కటకట

వర్ధన్నపేట, సెప్టెంబర్ 29: బండౌతాపురంలో ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలానికి మిషన్ భగీరథ నీరు వచ్చే ప్రధాన పైపులైన్‌లో లోపాలు ఉండడంతో అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. దీంతో ఐదు రోజులుగా బండౌతాపురం, రెడ్డిపాలెం, అంబేద్కర్‌నగర్, బొబ్బలికోటకు నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో మహిళలు సుదూర ప్రాంతంలోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు..

దర్శనానికి తరలిన ఆర్యవైశ్యులు

దర్శనానికి వెళ్తున్న ఆర్యవైశ్యులతో గుండా ప్రకాశ్‌రావు

గిర్మాజీపేట, సెప్టెంబర్ 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దర్శనం కోసం వెళ్తున్న 32వ బ్యాచ్ ఆర్యవైశ్యులకు శనివారం రాత్రి స్నాక్స్ కలిగిన క్యారీబ్యాగ్స్‌తోపాటు వాసవీమాత ప్రతిమలను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు అందజేశారు. దర్శన్‌యాత్ర ద్వారా కేవలం రూ. 525లకే కన్యకాపరమేశ్వరి దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సెలింగ్

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 29: వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు మట్టెవాడ పోలీసులు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. మట్టెవాడ ఎస్సై సాంబయ్యతో పాటు బ్లూ కోర్స్ సిబ్బంది ఆకతాయి చర్యలు, అవాంచనీయ ఘటనలు జరగకుండా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి, ఆటో డ్రైవర్లందరినీ పిలిచి ప్రయాణికులపై మర్యాదగా ఉండాలని సూచించారు. ఆకతాయి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయగానే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంటారని పోలీసులు చెప్పారు.

మెడల్స్, సర్టిఫికెట్లు చూపుతున్న విద్యార్థులు

కరాటే పోటీల్లో విద్యార్థులకు మెడల్స్

నర్సంపేట, సెప్టెంబర్ 29: హనుమకొండలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో నర్సంపేట విద్యార్థులు బంగారు పథకాలు సాధించినట్లు రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ రచ్చ భవానీచంద్ తెలిపారు. కియో జపాన్ కరాటే సంస్థ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పట్టణానికి చెందిన షిటోకాన్, జపాన్ కరాటే డూ ఇండియా హంబూ సంస్థ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్స్ సాధించారు. విద్యార్థులను సంస్థ ఇండియా చీఫ్ ఇన్స్పెక్టర్ షిహాన్ రచ్చ శ్రీను అభినందించారు.

'జీవన ఎరువులు ఉపయోగించాలి'

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 29: రైతులు కెమికల్ ఫర్టిలైజర్‌తో పాటు జీవన ఎరువులు కలిపి ఉపయోగించాలని, తద్వారా భూమి పీహెచ్ లెవల్ పెరుగుతుందని బయో ఫ్యాక్టర్ ఏఎస్ఎం గోపగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం భాంజీపేటలో బయో ఫ్యాక్టర్ కంపెనీ ఆధ్వర్యంలో అవగాహన స